ఆదివారం

ప్రజాశక్తి

జూన్ 29, 2003



నదీజలాల అనుసంధానం సాధ్యమా?

హ్యాపీ బర్త్‌డే

(29-6-2003 నుండి
5-7-2003 వరకు)

ఎ.శిరీష
2 సం॥, 29. 6. 2001
యశోద-సురేష్
తుమ్మలూరు-రంగారెడ్డి

వి.ప్రియాంక
7 సం॥,29. 6. 1996
ప్రేమలత-సతీష్
తెనాలి-గుంటూరు

ఎమ్.డి.హమీద్
7 సం॥, 1996
బాచ్మట్‌పల్లి-రంగారెడ్డి

కె.మోహనదివ్య
10 సం॥,1. 7. 1993
జగదీశ్వరి-జగదీశ్వరరావు
నందిని అపార్ట్‌మెంట్-వైజాగ్

కె.శేఖర్
10 సం॥,1. 7. 1993
జగదీశ్వరి-జగదీశ్వరరావు
నందిని అపార్ట్‌మెంట్-వైజాగ్

బి.యశ్వంత్‌బాబు
2 సం॥, 3. 7. 2001
అన్నపూర్ణ- శ్రీనివాసరావు
మంగళగిరి-గుంటూరు

మాధురి
8 సం॥, 4. 7. 1995
జానకి- కుమారస్వామి
కొత్తూరు-శ్రీకాకుళం



టి.తరుణ్
5 సం॥, 4. 7. 1998
రజని-శ్రీనివాసరావు
బోనకల్లు- ఖమ్మం

కలంస్నేహం

పేరు: కె.అప్పలనాయుడు,
వయసు : 7సం॥
చదువు :2 వతరగతి
హాబీలు : కార్టూన్ చిత్రాలు చూస్తాను. బంతి నా ప్రాణం.
పూర్తి చిరునామా : కె.అప్పలనాయుడు, సన్నాఫ్ కె.జగదీశ్వరరావు, గ్రౌండ్‌ఫ్లోర్ నెంబర్ 5, నందిని అపార్ట్‌మెంట్, 4వ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, విశాఖ పట్టణం.

పేరు:బొగ్గు భాగ్యలక్ష్మి,
వయసు : 16సం॥
చదువు :10వతరగతి
హాబీలు : పుస్తకపఠనం, డ్రాయింగ్ వేయడం, క్యారమ్స్ ఆడడం, స్నేహితులతో మాట్లాడడం, కలిసి ఆడడం. .
పూర్తి చిరునామా : బొగ్గు భాగ్యలక్ష్మి, ఆనంద్ నగర్, అంబర్‌పేట్, హైదరాబాదు- 500089.

నేస్తాలూ... మీకుకూడా కలంస్నేహం చేయాలని వుందికదూ. మరి ఆలస్యం చేయకుండా పోస్టుకార్డు తీసుకుని మీ హాబీలు, అడ్రస్ రాసి, ఫొటో అంటించి మాకు పంపండే.

క్విజ్ 62 జవాబులు

1.కింబర్లీ 2. సుబాస్ చంద్రబోస్ 3. అమెరికా పౌరుడు 4. హోమర్ 5. 98.4 డిగ్రీలు 6. వ్యవసాయము 7. టిబెట్టు 8. తరగతి అంతరము 9. అంటార్కిటిక్ 10. మోటూరు హనుమంతరావు

క్విజ్ 61కి సరైన సమాధానాలు రాసిన వారు :

కాలువ శ్రీ అనూహ్య, 5వ తరగతి, టి. బాపయ్య చౌదరి, 10వ తరగతి, డి.రమాదేవి 6వ తరగతి, బ్రాడీపేట, గుంటూరు. సిహెచ్. అనంతమ్మ, 9వ తరగతి, ఎ.సాగరిక, 7వ తరగతి, పాతపొన్నూరు, గుంటూరు. ఎ.నరసింహారావు, 10వ తరగతి, గవరపాలెం, విశాఖ. టి.ఉషశ్రీ, 6వ తరగతి,టి.శ్రీవిద్య, 7వ తరగతి, ఎవల్ స్కూల్, కనిగిరి, ప్రకాశం.

ఈ పతాకం ఎవరిది?

ఎరుపు అడ్డ చారల మధ్య తెలుపుచార. అందులో ప్రత్యేక గుర్తు. ఇది ఏ దేశపు పతాకం?

జవాబు: లెబనాన్

ఎవరు తెలివైనవారు?

ఒక ఊళ్లో ఓ మంగలి వున్నాడు. ఊరివారంతా అతను చాలా తెలివైనవాడని చెప్పకుంటారు. అది ఆ ఊరి రాజుగారికి నచ్చదు. అతనికంటే తనే తెలివైన వాడినని రాజుగారి నమ్మకం. ఎలాగైనా తనే తెలివిగలవాడినన్న విషయాన్ని నిరూపించుకోవాలనుకుంటాడు. ఒక రోజు మంగలికి కబురు పెడతాడు. క్రాఫ్ చెయ్యమంటాడు. సరేనని క్రాఫ్ చేస్తాడు. అప్పటి వరకు ఊరుకుని జుట్టు నేల మీద



పడ్డాక 'నా జుట్టు నాకు కావాలి. ఇవ్వు' అంటాడు. రాజు చెప్పింది చెయ్యకపోతే తల తీసేయిస్తాడని మంగలికి తెలుసు. అందుకని జాగ్రత్తగా నేలమీది జుట్టంతా పోగుచేసి ఇంటికి తీసుకెళతాడు. దాన్ని విగ్‌లాగా తయారు చేస్తాడు. తర్వాత రాజుగారి దగ్గరకు వెళ్లి ఆ విగ్‌ను రాజుతలకి తగిలిస్తాడు. రాజు సంతోషిస్తాడు. అప్పడు మంగలి 'రాజుగారూ... రాజుగారూ మా ఆవిడ లడ్లు మాబాగా చేస్తుందండి. ఒక్కటి రుచి చూడండి' అని ఇస్తాడు. రాజు తింటాడు. చాలా బావుందనిపించింది... మరో రెండు అడిగి ఇప్పించుకుని తింటాడు. అప్పడు మంగలి 'నా లడ్లు నాకు కావాలి. ఇవ్వండి' అని పేచీ పెడతాడు. 'తినేసిన లడ్లు ఎక్కడినుంచి తేవాలి?' అని అడుగుతాడు రాజు. మరి కత్తిరించిన జుట్టు నేనెక్కడినుంచి తెచ్చేది?' అని బదులు ప్రశ్నిస్తాడు మంగలి. అప్పడు రాజుగారు అతని తెలివికి ఆశ్చర్యపోతాడు. తనకంటే మంగలే తెలివైన వాడని ఒప్పకుంటాడు.

సిహెచ్.మణికంఠ, 9వ తరగతి, సిహెచ్. విజయ్, 7వ తరగతి, ఆకివీడు.

పదాల పదనిసలు

ఒక్క అక్షరం కలపండి

?	కలము
	గము
	ర్వము
	జావుగా
	మయము
	ప్తపది

గతవారం జవాబులు

త	ల
	రాజు
	క్షణం
	పస్సు
	పాలా
	రుణం

ఎడారి ఓడ - రాకాసి పీడ

* రుక్మిణి

"అసలు మన బతుక్కంటే ఒంటెల బతుకులే బెటరు! ధు... యెదవ జల్మ.. ధు.. గుక్కెడు.. గిలాసెడు నీళ్ళు... నా పెండ్లాం రాత్తిరి నుండి గా ఊరబావి అడుగు పట్టుకుని గీకుడాయె! ధు..." రాంసాయి కాండ్రించి వుమ్మాడు.

"మరి గదేంది.. ఒంటెలంటవ్.. ఎవడన్న అమ్ముతండా? సర్కసోల్లా?" పనీపాటాలేని జక్కులోడు హుషారుగా అడిగాడు. రాంసాయి చురచుర చూసి మళ్లా కాండ్రించాడు. "కుటుంబానికో లొటపిట వుంటే బావుంటుందని మన చంద్రబాబుగారు ప్లానేమైనా చేస్తండా... మనకెందుకు... అబ్బో... యాడకట్టుకుంటం."

"అరె... దమాకుందార... ఒంటెలంటే ఎడారి ఓడలు... గవి ఒకసారి గిన నీళ్ళు తాగితే వంద రోజుల్దాకా మళ్ళా నీళ్లక్కర్లేదు... గది సంగతి..." వింటున్న యాద్గిరి బీడీ రెండు దమ్ములు పీకి ఇద్దర్నీ చెరో కసురు కసిరి వాళ్ళ నోళ్ళు మూయించాడు.

"ఒరే... ఒంటె చాలా తెలివైన జంతువు... పెద్దమూపురం.... చిన్న తలకాయ వున్నా అది మనందరి కన్నా చాలా తెలివైంది. దాని గురించో చిన్న కథ చెప్తా వినండ్రా... అని యాద్గిరి అనేసరికి జక్కులోడు సంబర పడ్డాడు. ఎట్లాగూ పనీపాటా లేదు. బాబుగారి కోటివరాల్లో తనకు ఏ 'వరం' తగులుకుని తన దరిద్రం పటాపంచలవుతుందోనని ఒకటే బాధ! తనకా సైకిలు దక్కదు. (ఏమో చూడాలి) ఇండ్ల పట్టా... ఊహూం.. రేషను కార్డు... ప్చ్.. తగిల్తే కక్కసుదొడ్డి తగిలాలె (యాఖ్) దాన్నెవడికన్నా అమ్ముకున్నా... అద్దెకిచ్చినా నాలుగు పైసలు రాల్తయేమో యాద్గిరిగాడ్ని అడగాలె! బండి నడిచేటట్లు లేదు.

"వినర... ఒక పెద్ద ఎడారి... అబ్బో... అంతా ఇసక... దుమ్ము.. ఎండ... వేడి... అతి డేంజరుగుందన్నమాట! ఒక అరబుగారు బిడారేసుకుని గా దినం పొద్దుగూకేటప్పటికి ఒక ఊట చెలమ దగ్గిన మకాం పెట్టిండు. ఎడారిలో రాత్రిపూట మాలావు చలిగదా! అబ్బో... ఒకటే వణుకుడు - ఇది పనిగాదనుకుని ఆయనగారు మంచి ఒక గుడారం బిగించేసినాడన్నమాట...

"వార్నీ... రాంసాయి మెచ్చుకోలుగా అన్నాడు.

"అందులోనే తిండీ... తాగుడూ.. అయిపోయింది. డేరా అంటే చిన్నదిగదా... అంటే ఒక మనిషి మాత్రమే సుఖంగా పండుకోడానికి వీలయ్యేది. జాగా లేదన్నమాట... అందుకని అరబుగారు పట్టు పరుపులు... బాలీసుల మీద కాళ్ళు బారజాపి నిద్రలోకి జారుకున్నాడు గదా... బయటేమో భయంకరమైన చలీ... ఈదరగాలీ...

"టెంటు టాపారం లేచిపోయిందా? లేక వాడిగ్గాని కక్కసుదొడ్డి అవసరం పడినాదిర..." అనాలోచితంగా జక్కులోడు బయటకు కక్కడంతో యాద్గిరి ఈసడించి రెండు తిట్లు తిట్టాడు.

"అది కాదెస్... బయట ఆయనగారు సవారీ అయిన ఒంటెను కట్టేసిండు గద! గది చలికి నీలక్కపోయి బిర్రబిగదీసుకుని వణుకుతూ మూల్గుతుందాయె".

"పాపం"

'వినర... అపుడది నెమ్మదిగా తన చిన్న తలకాయను గుడారం పరదా నుండి లోపలకు పెట్టంగానే అరబుగారు హడలిపోయిండు... "ఏందే ఇదీ... నీ తల తిరుగుడేందీ... నా డేరాలోకి నూకిపారేసినవ్" అని కసురుకున్నాడు.

"ఓయి దొరా... నేను నీ నమ్మిన బంటును. నిన్ను నా వీప్మీద ఎండలో... వానలో... చీకట్లో మోస్తున్ననగద... నీ యాపారానికీ...లాభానికీ సాయం చేస్తున్నా... నీకు నా తలకాయంటే అస్సలు లెక్క లేకుండా పోయింది - మనకు అన్నిటికన్నా 'తలకాయ' చాలా ప్రధాన గదా! అదుంటేనే గదా నాల్గు రూకలు... గీ తలకాయ నల్లబడకుండా చల్లంగుండాలంటే దీన్ని మటుకు ఈ డేరాలో నూకనీ..." అని హితబోధ చేసింది. దానికి అరబు సమ్మతించాడు. మరోపావు గంటకు దాని మెడబారున సాచి అరబుగారి గెడ్డాన్ని దాని కింద పెదిమతో తాకి తట్టి లేపింది. అరబు అదిరిపోయాడు.

"యజమానీ... ఎవరూ తల్లీ పిల్లను వేరు చేయరు. అది ధర్మకాదు - తలకాయతల్లి... పిలకాయ మెడగదా! నువు బబ్బో..." అని సముదాయించింది - తర్వాత మరో పావుగంటకు తన ముందు రెండు కాళ్ళను గుడారంలోనికి జొనిపి టకటకలాడించడంతో అరబు అయోమయంగా చూశాడు.

"కాళ్ళు గదా... కాస్తంత ఇవి వెచ్చగా వుంటేనే రేపు నువు నా వీపుమీద సవారీ లగాయించేది. నువు పడుకో... జరుగు... కాస్తంత... నా కాళ్ళే గదా." అని సముదాయించడంతో అరబు మరి మాట్లాడకుండా అట్లా ఒదిగి గమ్మున బబ్బుండి పోయాడు - అప్పటికే డేరా బాగా ఇరుకైపోతే అరబుగారు ఓ మూలకు జరిగి ముడుచుకోక తప్పలేదు - మనసులో తిట్టుకుంటూ... తిప్పలు పడుతూ అరబుగారు నిద్దట్లోకి జారుకున్నాడు.

మరోగంట గడిచేసరికి అరబుగారి ఒళ్ళంతా గడ్డకట్టి... కాళ్ళు చేతులు వంకర్లు పోయి నీలుగుతుండడంతో గభాల్న కండ్లు తెరిచాడు. గుడారం నిండుగా ఒంటె బుద్ధిగా ముడుచుకుని అరబుగార్నిఎపుడో డేరా బయటకు తన్నేసి మూతి బయటకు పెట్టి ముసిముసిగా నవ్వుకుంటుంది."

యాద్గిరి ముగించేసరికి జక్కులోడికి తన కోటి వరాల బాపతు కక్కసుదొడ్డి గుర్తుకు వచ్చి గాబరా పడిపోయాడు.

"ఓర్నీ... అవతల బోల్డంత పని... నీ ఒంటె కదా.. కుంట కథలు... సంబడం చాలు.... అవతల నా కక్కసు దొడ్డి పైరవీ చేసుకోవాలె!"

"ఓరి పిచ్చోడా! అసలు డేంజరంతా ముందుందిరా... ఇది గాని అమలు జరిగితే నీ బతుకు కక్కసు దొడ్డే!"

"ఆం" వాడు నోరు బార్లా తెరిచాడు.

"వినరా... అవతల అమెరికోడు మన దేశంలో మన మిలట్రీ స్థావరాల్లో తన పటాలాన్ని దింపి స్థావనం పెట్టకోడానికి కావాల్సిన తతంగమంతా చేస్తున్నారు. ముందు లొటపిటలా తలనూకి, మన సైన్యానికి సాంకేతిక సలహాలు... సహాయం అన్నాడా... తర్వాత సిగ్గులజ్జాలేని మన యన్డీయే - భా.జపా.వాండ్లు వీళ్ళ సైన్యంతో కలిసి ఉమ్మడి విన్యాసాలు... విలాసాలంటే లొటపిట ముందు కాళ్ళు డేరాలోకి నూకె! ఇపుడేమయితందీ? మొత్తానికి మొత్తం వాడి మిలట్రీ మందేశంలోకి దిగిపోతుంది. అటెంక మనల్ని ఓ తన్నుతన్ని కక్కసు దొడ్లోకి నెడతది.. ఇక్కడ్నుంచి మొత్తం ఆసియా మీద పెత్తనం చేస్తది - మన సైన్యాన్ని కూడా అటు ఉరుకు... ఇటు వెళ్ళు.. అని ఆర్డర్లేస్తది. ఇంగ అది తిష్ట వేసి మరో ఉపగ్రహ దేశంగా మన దేశం డేరా మొత్తాన్ని ఆక్రమించుకుంటుంది... మరిక అద్వాంసుగా మన చంద్రబాబుగారేమో కక్కసు దొడ్లు కట్టించిపార నూకుతానని ప్రతిజ్ఞలాయె...

అప్పటికే ఉలుకూ... పలుకూ లేకుండా రాందాసు... జక్కులోడు భయభ్రాంతులై రావి చెట్టు మొదట్లో మూర్ఛలోకి జారుకున్నాడు. ◆

ఆశాకిరణాలు ఈషా, అంకిత

భారత్‌లో టెన్నిస్ అంటే ఎవరికైనా వెంటనే స్ఫురించే పేర్లు రామనాథన్ కృష్ణన్, రమేష్ కృష్ణన్, విజయ్ అమృతరాజ్, ఆనంద్ అమృతరాజ్, లియాండర్ పేస్, మహేష్ భూపతి. వీరు చెప్పుకోదగ్గ విజయాలనే సాధించారు. అయితే మహిళా రంగంలో మాత్రం అంతగా పేరు ప్రఖ్యాతులు సంపాదించిన వారు భారత్‌లో కొరవడ్డారు. టెన్నిస్ దాదాపు పురుషులకే పరిమితమైన క్రీడా అనిపించే పరిస్థితి దేశంలో నెలకొంది.

ఈషా లఖానీ

అన్ని రంగాల్లో వలే క్రీడా రంగంలో కూడా ఇటీవల మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఇందులో భాగంగా దేశంలో మహిళా టెన్నిస్ అభివృద్ధి చెందసాగింది. అనేకమంది యువ క్రీడాకారిణులు ఇటీవల రాణిస్తున్నారు. వీరిలో ముఖ్యమైన స్థానం మన హైదరాబాద్‌కు చెందిన సానియా మీర్జాకు దక్కుతుంది. ఈమె దేశవాళీ టోర్నమెంట్లలో రాణించడంతోపాటు అంతర్జాతీయ టోర్నమెంట్లలో కూడా తన ప్రతిభాపాటవాలను ప్రదర్శిస్తోంది. ఆమె గ్రాండ్‌శ్లామ్ పోటీల్లో కూడా పాల్గొంటోంది. డబుల్స్‌లో బాగానే రాణిస్తున్నప్పటికీ సింగిల్స్‌లో మాత్రం కొంత వెనుకపడింది. ఇక మహిళా టెన్నిస్‌లో ఇటీవల ఎక్కువగా వినిపిస్తున్న పేర్లు ఈషా లఖానీ, అంకితా భాంబ్రి. వీరు నిలకడగా ఆడుతూ అనేక విజయాలను సొంతం చేసుకుంటున్నారు. వీరిద్దరే కాక శీతల్ గౌతమ్, లిజా పెరీరా, సోనాల్ ఫడ్కే, అర్చనా వెంకట్రామన్, శృతి ధావన్ వివిధ టోర్నమెంట్లలో రాణిస్తున్నారు. శాటిలైట్ టెన్నిస్ సర్క్యూట్ పోటీల్లో అంకితా భాంబ్రి, సోనాల్ ఫడ్కే, ఈషా లఖానీ తమ సత్తా నిరూపించుకుంటున్నారు. మందు వేసవిలో ఇండోర్ నగరంలో నిర్వహించిన డబ్ల్యూటిఎ టోర్నమెంట్‌లో శృతి ధావన్ అటు సింగిల్స్, ఇటు డబుల్స్‌లో రాణించి ఫైనల్‌కు చేరుకుంది. డబుల్స్‌లో టైటిల్ సాధించింది. సింగిల్స్ టైటిల్ ఇషా లఖానీ పరమైంది. పంజాబ్ విశ్వవిద్యాలయంలో మాస్ కమ్యూనికేషన్ కోర్సు చదువుతున్న 19 ఏళ్ల శృతి ఒత్తిడిని తట్టుకుని నిలబడ గల స్థైర్యం తనకు ఉందని నిరూపించుకుంది. సెకండ్ సీడెడ్ శీతల్ గౌతమ్‌పై ఆమె ఆడిన తీరు అందరి ప్రశంసలు చూరగొంది. అయితే ఆమె సింగిల్స్‌లో ఇషా లఖానీ ముందు నిలవలేకపోయింది.


అంకితా భాంబ్రి

టైటిల్ గెలుచుకోవడం క్రీడాకారుల్లో ఆత్మవిశ్వాసాన్ని ఇనుమడింప చేస్తుంది. తాము కూడా ఎంతో కొంత సాధించగలమన్న విశ్వాసం వారిలో పాదుకొంటుంది. 19 ఏళ్ల లిజా పెరీరాకు కూడా ఇది వర్తిస్తుంది. ఢిల్లీలో జరిగిన ఐటిఎఫ్ మహిళా సర్క్యూట్ టోర్నమెంట్‌లో ఆమె సింగిల్స్ టైటిల్ చేజిక్కించుకుంది. ఈ టోర్నమెంట్‌లో అర్చనా వెంకట్రామన్, శీతల్ గౌతమ్, ఇషా లఖానీ, శృతి ధావన్, అంకితా భాంబ్రి వంటి వర్ధమాన క్రీడాకారిణులను ఓడించి టైటిల్ హస్తగతం చేసుకోవడం ఆమెలో ఆత్మవిశ్వాసాన్ని ఇనుమడింప చేసింది. 14 ఏళ్ల మధురా రంగరాజన్ రెండో రౌండ్‌లో శీతల్‌ను ఓడించి సంచలనం సృష్టించింది. ఈ టోర్నమెంట్‌లో వర్షా శివశంకర్ తాను కూడా భవిష్యత్తులో మంచి క్రీడాకారిణిగా రూపుదిద్దుకోగలనని నిరూపించుకుంది. ఇక నిలకడగా ఆడటంలో తనకు మరొకరు సాటిలేరని అంకితా భాంబ్రి అనేకమార్లు నిరూపించింది. గ్రాహ్యశక్తి గల అంకిత వంటివారికి మరొకరు మార్గనిర్దేశం చేయాల్సిన అవసరం లేదు. ఇటువంటి వారికి ఏవో సలహాలు ఇవ్వడం కంటే వారి ఆటను వారికి వదిలివేయడం సమంజసంగా ఉంటుంది. ఇది అంకిత విషయంలో మరింతగా వర్తిస్తుంది. ఢిల్లీలో జరిగిన ఐటిఎఫ్ సర్క్యూట్ పోటీల్లో ఆమె టైటిల్ గెలుచుకుంది. తాను నిశ్చలంగా, క్రమంగా మెరుగుపడుతున్నట్లు ఆమె ఈ టోర్నమెంట్‌లో నిరూపించుకుంది. పొరపాట్ల నుండి పాఠాలు నేర్చుకోవడాన్ని మించి మరొకటి ఉండదు. అంకిత త్వరితగతిన తన పొరపాట్లు ఏమిటో అంచనా వేసుకుని సరిదిద్దుకోగల క్రీడాకారిణి. ఇది అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో గెలుపొందేందుకు అవసరమైన టెంపర్‌మెంట్ అనడంలో సందేహం లేదు. తన భవిష్యత్తును తీర్చిదిద్దగల టోర్నమెంట్లను ఎంపిక చేసుకోవడంలో మరింత శ్రద్ధ చూపితే ఆమె బాగా పరిఢవిల్లగలదు. ముంబయికి చెందిన 20 ఏళ్ల సోనాల్ ఫడ్కే కూడా జాతీయ రంగంలో తన మార్క్ చాటుకుంది. ఢిల్లీలో జరిగిన మూడో అంచె సర్క్యూట్ టోర్నమెంట్‌లో ఆమె ఇషా లఖానీ, లిజా పెరీరా వంటి మేటి క్రీడాకారిణుల నుండి ఎదురైన పోటీని తట్టుకుని విజేతగా నిలబడింది. హైదరాబాద్‌లో జరిగిన జాతీయ జూనియర్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో స్థానిక విష్ణువర్ధన్, పూనమ్ రెడ్డి టైటిల్స్ గెలుచుకుని భావి ఆశాజ్యోతులుగా నిలిచారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని అయిన పూనం ధాటికి మేఘనా పరిటాల తాళ లేకపోయింది. తొలుత నిదానంగా ఆరంభించే పూనమ్ తరువాత వేగం పుంజుకుని ప్రత్యర్థిని ఊపిరి సలుపుకోనివ్వదు. ఆమె సానియా మీర్జాతో కలిసి డబుల్స్ టైటిల్‌ను కూడా గెలుచుకుంది. ఏమైనా వీరు భారత్ మహిళా టెన్నిస్ ఆశాకిరణాలుగా పేర్కొనవచ్చు. ప్రభుత్వం వీరిని ప్రోత్సహించి అభివృద్ధి చెందేలా చూడాలి. స్పాన్సర్లు కూడా ముందుకు వచ్చి తమ వంతు కర్తవ్యం నిర్వహించినపుడే ఏ క్రీడ అయినా అభివృద్ధి చెందుతుంది. ప్రోత్సాహం, సహాయ సహకారాలు లేనిదే ఎవరూ రాణించలేరు కదా! ◆

ఆదర్శం

* దర్శన్



'చెప్పులో రాయిలాగా ఇంటిలో పోరు ఇంతింత గాదు' అన్నట్లు కలర్ టీవీ కొనమనే డిమాండు రోజురోజుకీ పెరిగి పోతోంది. ఈ విషయంలో తన భార్య, ఇద్దరు పిల్లలది ఒక జట్టు. తానొక్కడూ ఒక జట్టు. వాళ్ళు కార్మికులు అయినట్లు, తాను యజమాని అయినట్లు. ఆ ఇంటికి యజమాని తానే. కష్టపడేది తానే. అలసిన తాను ఇంటికి వెళ్ళి శారీరకంగా, మానసికంగా సేద తీర్చుకోవాలనే తపనతో వెళ్ళగానే తాను ఏ స్థితిలో ఉన్నది కూడా గమనించకుండానే పోరు మొదలు పెడుతుంది. ఆమెతో వేగలేక ఆఫీసు మూసినాక కూడా టీ తాగి క్లబ్బు రూములో పేపర్లు తిరగేస్తుంటాడు విశ్వం.

"బాలరాజు అన్నయ్య వాళ్ళు కలర్ టీవీ కొన్నారు. కేబుల్ కనెక్షను కూడా తీసుకున్నారు. పిల్లలిద్దరూ టీవీ చూడ్డానికి వాళ్ళింటికి వెళ్ళారు. మన బ్లాక్ అండ్ వైట్ టీవీలో దూరదర్శన్ ప్రోగ్రాం చూడలేక పోతున్నామంటున్నారు" అతడికి ఇచ్చి ఎదురుగ్గా కుర్చీలో కూర్చుంటూ అంది లక్ష్మి.

'ఆఫీసు నుంచి వచ్చీ రాగానే టీవీ పాట ఎత్తుకున్నావు. భర్త అనే వాడు ఆఫీసు నుంచి వచ్చాడు. కనీస విశ్రాంతి అవసరముంటుంది. అన్న తలంపురాదు. రాగానే మొదలుపెడ్తావు' చిరాకు పడ్డాడు విశ్వం.

'బాలరాజు అతడికి సహోద్యోగి. సమ వయస్కుడే. అటెండరు నుంచి క్లర్కుగా ప్రమోటు అయ్యాడు. ఆ క్యాడర్‌లో తన కంటే చాలా జూనియర్. ప్రమోషన్ మీద ఈ ఊరొచ్చాడు. జాయిన్ అయిన మొదటి రోజున 'మీ ఏరియాలో అద్దెకు పోర్షను ఉంటే చూడండ్రి సార్' అన్నాడు. తన పక్కసీటు కేటాయించారు. కాబట్టి ముందుగా తననే అడిగాడు. పక్క పోర్షను ఖాళీగా ఉంటే చెప్పాడు. అతడు తన పక్కన చేరటం వల్ల తన సంసారంలో ఇన్ని చిక్కులు ఎదుర్కోవలసి ఉంటుందని ఊహించి కూడా ఎరుగడు విశ్వం.

అతడు ఒట్టి చిల్లర మనిషి. చేసిన ప్రతిపనికీ ఆఫీసులో వందకి, యాభైకి చేయి చాపుతాడు. టీవీ ఇన్‌స్టాల్‌మెంటు మీద తెచ్చిన విషయం తనకు బాగా తెలుసు.

ఆఫీసులో విశ్వంకు మంచి పేరుంది. అతడి పట్ల అతడిపై అధికారులు కూడా గౌరవంగా ఉంటారు. పనిపట్ల నిజాయితీ, విషయం మీద సమగ్ర అవగాహన, క్వొరీలు వేసి పెండింగు పెట్టకుండా ఫైల్సు క్లియర్ చేయడం, రిమార్క్సుకి, నోట్సుకి అప్పటికప్పుడు సమాధానాలు రాసి పంపడం..." వంటి కారణాల వల్ల కస్టమర్లు కూడా అతడి పట్ల గౌరవం వ్యక్తం చేస్తారు. అతడికున్న సామాజిక అవగాహనకు సహచరులు అతడ్ని పెద్దమనిషిగా పిలుస్తారు.

బాలరాజు చేతిలో నోటు పెడితేగాని ఫైలు కదలదు. పని విధానం తెలియని అతడు ప్రతి విషయంలో తన సలహా కోరుతుంటాడు. అట్లాంటి బాలరాజును కుటుంబ వ్యవహారాల్లో తనకన్నా ఉన్నత స్థానంలో ఉంచి ఆదర్శంగా చూపెడుతూ తన్ను దెప్పుతుంటే చిరాకు కోపం రాక ప్రశాంతంగా ఎలా ఉండగలడు తాను'' తనకు తానే సముదాయించుకున్నాడు విశ్వం.

వెనుకటి రోజులే హాయి. ఇంతగా కన్స్యూమరిజం లేదు. మూడు పూటలా తిండి, నాలుగైదు జతల బట్టలు, ప్రయాణానికి సైకిలు, వినోదానికి రేడియో ఉంటే సుఖంగా బతుకుతున్నట్లు లెక్క. అప్పుడు ఇంతగా అవసరాలు, ఖర్చులు ఉండేవి కావు.

ఓ యాభై, అరవై వేలు ఖరీదు చేసే ఫర్నీచర్, పదివేలు ఫ్రిజ్, పదిహేను వేలు కలర్‌టీవీ, ఇవన్నీ అమర్చుకోవడానికి కనీసం నాలుగ్గదుల పోర్షను, అందుకు అద్దె, అధిక కరెంటు బిల్లు... ఇంకా జీతం ఏం సరిపోతుంది.

బాలరాజు వాయిదాల పద్ధతిన ఇవన్నీ అమర్చుకున్నాడు. నెల జీతం ఇన్‌స్టాల్‌మెంటులకు, స్కీములకు, డిపార్టుమెంటు అడ్వాన్సులకు సరిపోతుంది. రోజువారి ఖర్చులకు కస్టమర్ల వద్ద రాబట్టుకుంటాడు. లంచం అనకుండా కస్టమర్ ఛార్జీ అని పేరు పెట్టారు ఆఫీసులో. విశ్వం కన్స్యూమరిజం టాక్స్‌గా భావిస్తాడు. మనిషి కన్స్యూమరిజానికి బానిస అవుతున్నాడు. తాను అట్లా కాకుండా ఉంటే ఇట్లా కక్కుర్తి పడాల్సిన అవసరముండదు అనే నిర్ణయానికి వచ్చాడు. తన ఆదర్శం నచ్చని వాళ్ళు తన్ను చులకన చేయడానికి చాటుగా తన్ను అదిమ మానవుడు అని నిక్‌నేమ్‌తో సంబోధిస్తున్నట్లు బాలరాజు చెప్పగా విన్నాడు.

వాళ్ళ బాధ వారిది. అట్లాంటి వాళ్ళు ప్రతి అంశాన్నీ డబ్బుతో కొలుస్తారు. విలువలు పట్టవు. వాళ్ళ జీవనం ఖరీదుగా, విలాసంగా సాగుతుంది. ప్రతిదినం వారి జేబులు డబ్బుతో నిండుతుంటాయి. కాని గౌరవం తక్కువైందని బాధ. వాళ్ళకు దొరకని గౌరవం తనకు లభిస్తుందని కడుపుమంట. ఆత్మన్యూనత కూడా తోడై ఉండొచ్చు. సిగరెట్లకూ, ఛాయ్‌లకు, మందుకూ, బిర్యానీకి ఖర్చు పెడ్తున్నా వారికి తగు గౌరవం దొరకడం లేదని ఆసూయ కాబోలు' అని విశ్వం అభిప్రాయం.

తానట్లా వాళ్ళలాగా దిగజారకూడదు. అందుకు తన కుటుంబ సభ్యుల సహకారం ఆశిస్తాడు. వినియోగదారీతత్వం మీద లెక్చరియ్యబోతే భార్యాపిల్లలు గయ్యిమని లేస్తారు. తమరుద్ధరిస్తుంది చాలక పిల్లల్ని కూడా ఖరాబు చేస్తవా అని మండిపడుతుంది. తన ఆలుబిడ్డలు తన్ను చేతకాని దద్దమ్మకు నీతులెందుకు అంటున్నట్లుగా ఊహించుకొని కుమిలిపోతాడు. అప్పుడు తాను వాల్మీకిని గుర్తుకు తెచ్చుకుంటాడు.

తను వాళ్ళకు ఏం తక్కువ చేశాడు. తిండికి కొదవ లేదు. ఒక్కొరికి అయిదారు జతలకు పైన్నే

దుస్తులున్నాయి. ఇద్దరు పిల్లలకూ స్కూలుకు వెళ్లడానికి లేటెస్టు మోడల్ సైకిళ్ళు కొనిచ్చాడు.

కాని తన పిల్లలు పక్కింట్లో అదీ బాలరాజు ఇంట్లో టీవీ చూడ్డం నచ్చలేదు. చదువుకునే పిల్లలకు దూరదర్శన్ ప్రోగ్రాంలు చాలవు. వాళ్ళిట్లా రంగుల ప్రపంచం కోసం చదువుకునే సమయంలో పక్కింట్లో టీవీకి పోకుండా ఆపి నిరుత్సాహపరిచే బాధ్యత తన శ్రీమతికి పట్టదాయె.

వాయిదాల మీద టీవీ కొనుక్కోవడం ఇష్టం లేదు. స్కీంల్లో చేరితే సమాజం యొక్క దోపిడి స్వభావం గురించి చైతన్యం కలిగిన తాను స్కీం లాస్ కింద రెండు వేలు నష్టపోవడం సమ్మతించలేదు. అందుకని, పి.ఎఫ్. నుంచి పదివేలు తీసి నెల జీతంలో రెండు వేలు మిగిల్చి, వచ్చే నెల వచ్చే బోనస్ నుంచి సర్దుతానని మిత్రుడి వద్ద మూడు వేలు చేబదులు తీసుకొని కలర్ టీవీ కొన్నాడు. తన భార్యా పిల్లల కళ్ళల్లో ఆనందం. వారి వినియోగతత్వం తన్ను ఓడించినట్లు పరాజితుడిగా ఆనందించలేకపోయాడు.

కొన్ని వారాలు గడిచాయి. ఒక రోజున "చాలాసేపు కూర్చోని టీవీ చూడ్డానికి ఈ ఫైబర్ కుర్చీలు అంత సౌకర్యంగా లేవు. నడుం పట్టేస్తుంది. సోఫా అయితే బాగుంటుంది. మనం నల్గురం కూర్చోవడానికి సరిపోయే సోఫా అయితే బాగుంటది. నువ్వు ఆఫీసుకు, పిల్లలు స్కూలుకు పోయినంక మధ్యాహ్నం నాకు, సాయంత్రం ఆఫీసు నుంచి రాగానే టీవీ చూస్తూ పడుకోవడానికి నాకు వీలుగా సుఖంగా ఉంటది. ఎంత అవుతది దానికి అంది లక్ష్మి భర్తతో.

కోర్కెను వెల్లడించడంలో ఆమె నేర్పరితనానికి మెచ్చుకోవాలో, కసురుకోవాలో అతడి మూడ్‌ను బట్టి ఉంటుంది.

"నువ్విట్లా డిమాండ్ వెనుక డిమాండ్ పెట్టుకుంటూపోతే బ్రతుకు అప్పుల పాలయితది" కసురుకున్నాడు.

'ఎంతయితది అన్నాను కాని కొనమన్నానా!" వెనకడుగు వేసిందామె. అయినా అతడికి అనుమానమే. మరో రెండు అడుగులు ముందుకు వేయడానికే ఆమె అట్లా తగ్గి ఉంటుందని, టీవీ కొన్న వారంలో ఉన్న హుషారు ఇప్పుడామెలో లేదు. క్రమంగా మూతి ముడుచుకునేదాకా వచ్చింది. అతడికి మానసిక ప్రశాంతత లేదు.

ఉదయం మూడు వేలు భర్త చేతిలో పెట్టి సాయంత్రం ఆఫీసు నుంచి వచ్చేటప్పుడు సోఫా కొనుక్కురమ్మంది.

"ఎక్కడిది ఈ డబ్బు?"

"మొన్న మా అమ్మ వచ్చినప్పుడు రెండు వేలు ఇచ్చింది. నా దగ్గరో వెయ్యి ఉంటేను"

"అంటే ఇంటి ఖర్చులకని తానిచ్చిన డబ్బులోంచి పిల్లలకు పళ్ళు కొనకుండా, తనకు గుడ్డు పెట్టకుండా, ఒక్కో పూట పులుసు, పచ్చళ్ళతో లాగించి పోపు డబ్బాల్లో, లేదా చీర మడతల్లో కూడబెట్టిన పైకం అన్నమాట" స్వగతంలో గొణుక్కున్నాడు అతడు. అచేతనంగా, మౌనంగా ఆ డబ్బు జేబులోపెట్టుకున్నాడు. ఆమెకు చాలా సంతోషం వేసింది, 'టీ పెట్టాను' తాగి వెళ్ళమంది. ఆ టీ చాలా రుచిగాఉంది.

* * *

విశ్వం కొడుకు సతీష్ పదో తరగతి ప్రథమ శ్రేణిలో పాసయ్యాడు. అతడి తల్లికీ, తండ్రికీ మళ్ళీ పోరు మొదలైంది. ఆరు నూరైనా కార్పొరేటు జూనియర్ కాలేజీలో చేర్పించాలని ఆమె. అంత ఖర్చు భరించలేమని అతడు'.

ఆ ఇల్లాలి మాట వింటే రెండు సంవత్సరాల ఇంటర్ చదువుకు డెబ్బై ఎనభై వేలు కావాలి. తర్వాత అమ్మాయి ఉంది. ఆమె చదువుకు, పెళ్ళిక చాలా ఇబ్బంది అవుతుంది. కట్న కానుకలు సమర్పించుకోవడానికి డబ్బు ఎక్కడ తేవాలి. అమ్మడానికి ఆస్తులు కూడా ఏమీ లేవు.

'ఏ దారీ లేదు' అన్నాడతడు.

'దారెందుకు లేదు. మీ ఆఫీసులోనే నువ్వు చేస్తున్న ఉద్యోగంలోనే బోలెడు దారులున్నాయి"

అతడదోలా చూశాడు. అతడట్లా చూస్తాడని ఆమెకూ తెలుసు. కానామె తన లక్ష్యం నుంచి వెనకడుగు వేయదల్చుకోలేదు. ఆమె తన చూపుల్ని పక్కకు తిప్పుకొని మాటల్లో వేగాన్ని, వాడిని పెంచింది.

"ఇవి మన చిన్నప్పటి రోజులు కావు. అప్పుడు సినిమాల్లో, కథల్లో, నవలల్లో సమాజం పట్ల తన బాధ్యత గురించి, నీతి నియమాల గురించి లంచగొండితనానికి వ్యతిరేకంగా కథలు వస్తుండేవి. వున్నకాల్లో నువ్వు అవ్వన్నీ బాగా చదివి వంటబట్టించుకున్నావ్. అప్పుడిన్ని ఖర్చులు లేవు. జీతం రాళ్ళు సరిపోయేవి. ఏ రోగం వచ్చినా సర్కారు దవాఖానకు పోతే సరిపోయేది. డాక్టర్ని ఇంటి దగ్గర కలిస్తే మరింత శ్రద్ధగా చూసుకునేటోళ్ళు. ఇప్పుడన్నీ మాయరోగాలు అయిపోయాయి. కాలేజీ ఫీజులు కూడా ఏమీ ఉండేవి కావు. టరమ్‌ఫీజు ఓ వంద రూపాయలుండేదేమో. ఏ డిగ్రీ చదివినా మంచి ఉద్యోగం దొరికేది. ఇప్పుడట్లా కాదుగా. ఇవ్వన్నీ నాకు తెలిసిన సంగతులే. లక్షలు పెట్టి చదువు 'కొనక'పోతే మనం ఏ లారీ డ్రైవరుగానో, ఆటోవాలా గానో బతకాల్సి వస్తది. అందుకని ఏదో దారివెతుక్కోవాలె. నిన్నేమన్నా పెట్టుబడి పెట్టి సైడ్ బిజినెస్ చేయమంటున్నానా, అది నీకు రాదని నాకు బాగా తెలుసు. ఫైలు రాగానే క్లియర్ చేసే పాడు అలవాటెందుకు నీకు. పెండింగులో ఉంచి నాన్చితే జేబులు నిండుతాయటగా!"

భర్తని చెడు మార్గానికి ప్రోత్సహిస్తుంది ఆమె. అతడ్ని తన దారి నుంచి మళ్ళించాలనే తాపత్రయం. అది చెడు అని ఆమెకూ తెలుసు. ఇప్పుడు మంచి చెడు ప్రసక్తిలేదు. మనిషి సమాజంలో గొప్పగా బతకాలి. నాలుగు పదులు దాటిన అతడు యవ్వనంలో నీతిగా బతికి, నడివయస్సులో దారి తప్పాలంటే రాజీపడలేక పోతున్నారు. అతడి మౌనాన్ని అలుసుగా ఎంచుకున్న ఆమె దెబ్బ మీద దెబ్బ వేస్తూనే ఉంది. ఇనుము మెత్తబడ్డప్పుడే వంక తీయాలని తెలుసామెకు.

'నీతి నియమాలు, ఆదర్శాలు. అయ్యా పతిదేవులవారూ నువ్వేమన్నా దేశ నాయకుడివా. వాళ్ళే నానా కంగాళీ పనులు చేస్తుంటే. మతం, దేవుడు భావవాదమని నువ్వు అంటావే ఒప్పుకుంటాను. నువ్వు చెప్పే భౌతిక వాదమే ఆచరించమంటున్నాను. లేకుంటే మన పిల్లలు దుమ్ముకొట్టుకపోతారు"

అతడు నోరు విప్పాడు.

"ఆదర్శాలు చెప్పడం కాదు. నేను ఆచరిస్తున్నాను. చెప్పి చేయకపోతే భావవాదం".

"ఏదో ఓ వాదం. మనిషి తన మనుగడ కోసం పోరాడతాడు. అది ఆచరణీయమేగా! తన పిల్లల్ని సమాజంలో సమున్నతంగా నిలబెట్టాలి. నీ ఆదర్శం నమ్ముకుంటే ప్రయివేటులో ఫీజులుకట్టలేక గవర్నమెంటు జూనియర్ కాలేజీలో చేరాలి. ఈ టౌనులో ఉన్న వాళ్ళందరికీ ఆ కాలేజీల సీట్లు సరిపోతాయిటండీ. ఓ నాల్గు వేలు పెట్టి మన టౌన్‌లోనే ప్రైవేటు కాలేజీలో చేర్పిస్తే ఆవరేజ్‌గా పాసవుతాడు. ట్యూషన్లు చదివి, కష్టపడితే క్లాసు రావచ్చు. కాని ఎం.సెట్‌ల ర్యాంకు వస్తదా, ఇంజనీరింగుల సీటు వస్తదా? హైటెక్కు లేకపోతే ఉద్యోగాలు దొరకవటగా. అప్పుడూ డ్రైవరు తప్పదు. అంటే అప్పుడు మన పిల్లవాడు కనీసం ఇప్పటి మన స్థాయిలో కూడా బతకలేడు. ఇంకా దిగజారిపోతుంది. నీ భాషలో చెప్పాలంటే వాడి జీవన ప్రమాణం పడిపోతుందిగా. లెక్చరియ్యడం గాదు. నీ కొడుకు జీవన ప్రమాణం పడిపోకుండా ఇంకా మెరుగుకావడానికి ఏం చేయాలో అది చేయి" అతడి ముఖంలోకి సూటిగా, ప్రశ్నార్థకంగా చూసిందామె. ఆమె తన్ను ఎకసక్కెం పెడ్తున్నట్లుగా తలచాడు.

తన భార్య వాదనా పటిమకు, ఆమె ఆలోచనా తీరుకు నివ్వెరపోయాడు.

మనగడ కోసం పోరాడు. ఇప్పుడంతా పోటాపోటీ. డబ్బు ఎంత సంపాదించాడంటున్నారే కాని, ఎట్ల సంపాదిస్తున్నారని ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. ఎంత ఖరీదుగా బతుకుతున్నారు. పిల్లల్ని ఏం చదివించారు అంటున్నారు. రిక్షా వాడికి, హమాలి వాడికి కాయకష్టం తప్ప మరో మార్గం లేదు. కాబట్టి వాళ్ళు చదివించలేదు. చదివించరు. కానీ మనకు అవకాశం ఉంది. నీకు వనరు ఉంది. ఆ వనరును సద్వినియోగం చేసుకొమ్మంటున్నాను...." ఇంకా మాట్లాడటానికి మాటలు లేక ఆమె ఊరుకుండిపోయింది.

ఆమెలో ఇంతటి తార్కిక శక్తిని అతడు ఎన్నడూ చవిచూడలేదు. ఆమెది తర్కమో, కుతర్కమో కాని అతడ్ని ఆలోచనల్లోకి నెట్టివేసింది. నిద్రపోతానని ఆమె లైటు ఆర్పివేసింది. అతడి బుర్ర చీకటితో తడుముకుంటోంది.

ఇంజనీరింగు చదివితే తప్ప ఉపాధి లేదంటూ మీడియా, ప్రభుత్వం హోరెత్తిస్తున్నాయి. కొన్ని బ్రాంచీల ఇంజనీరింగు గ్రాడ్యుయేట్లు నిరుద్యోగులుగా కుములుతున్నారు. సాధారణ డిగ్రీలకు ఉద్యోగాలు శూన్యమే. ఇంజనీరింగ్‌లో కంప్యూటరో, ఎలక్ట్రానిక్సో అయితే తప్ప ఉపాధి లేదు. రెండు సంవత్సరాలు ఇంటర్‌కు, ఎం.సెట్ కోచింగుకు లక్ష రూపాయలు. కలర్ టీవీకి పదిహేను వేలు, ఫ్రిజ్ పదివేలు, కూలర్ అయిదువేలు. ఇంకేవో కొన్ని వంటింటి సామాన్లు, ఫర్నిచర్‌కు యాభైవేలకు పైనే ఖర్చు పెట్టించింది ఈ రాకాసి ఇల్లాలు. ఆ డబ్బులు ఉంటే ఇప్పుడెంతో ఉపయోగపడేది. ఇప్పుడు తనకు లెక్కరిస్తోంది. పి.ఎఫ్.లో పదిహేనువేల దాకా ఉన్నాయి. సొసైటీ నుంచి అడ్వాన్సు తీసుకుంటే మొదటి సంవత్సరం గడుస్తుంది. రెండో సంవత్సరం కూడా రికవరీ నుంచి తిరిగి అడ్వాన్సు తీసుకోవచ్చు. ఇంటర్ వరకైతే గట్టెక్కొచ్చు. పై సీటుకు ర్యాంకు రాకుండా పెయిడ్ సీటుకు వస్తే నాలుగు సంవత్సరాలకు రెండు లక్షలకు పైన్నే అయితది. మరి

(మిగతా 23వ పేజీలో)

పుస్తక పరిచయం

బాబు బడాయి కబుర్ల బండారం

రాష్ట్రంలో అందరికన్నా ఎక్కువగా ఏడున్నరేళ్ళపాటు కొనసాగిన ముఖ్యమంత్రిగా రికార్డు సాధించానని చంద్రబాబునాయుడు ఉబ్బిపోతున్నారు. నిజానికి ఇదంత గొప్ప విషయమేమీ కాదు. పైగా జ్యోతిబాసు లాంటి వారి రికార్డుతో పోల్చుకుంటే ఇదేపాటిది? ఇక్కడ ఇతరులు తక్కువ కాలం ముఖ్యమంత్రులు గా కొనసాగారు కాబట్టే చంద్రబాబు నాయుడు ఈ 'రికార్డు' సాధించారు. సరిగ్గా ఇలా గొప్పలు చెప్పుకుంటున్న సమయంలోనే 'కాగ్' తాజా నివేదిక వెలువడింది. దేశంలో ఏ ఇతర రాష్ట్రం కన్నా ఎక్కువ అభివృద్ధిని తన హయంలో సాధించాననే చంద్రబాబు బడాయి కబుర్ల బండారాన్ని ఆ నివేదిక బయటపెట్టింది. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని నివేదిక స్పష్టం చేసింది. ఒక వైపున రెవెన్యూ ఆదాయం రేటు తగ్గిపోతూ ఉంటే అప్పుల భారం అధిక వేగంతో పెరిగిపోయింది. తెచ్చిన అప్పుల్లో సగానికి పైగా పాత అప్పులు తీర్చడానికే పోతున్నాయి. విషమ షరతులకు తలొగ్గి ప్రపంచ బ్యాంకు ఇంకా ఇతర అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నుండి తెచ్చిన రుణాలను సక్రమంగా, సంపూర్ణంగా వినియోగించడం లేదని కూడా నివేదిక వెల్లడించింది. ఐ.టి.తోనే అంతా అయిపోతుందన్నట్లుగా ఆర్భాటపు ప్రచారం చేసే చంద్రబాబు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇ-సేవ అత్యంత లోపభూయిష్టం మాత్రమే కాకుండా, వినియోగదారుల ప్రయోజనాలను, ప్రభుత్వ ప్రయోజనాలను ప్రమాదంలో పడవేసి, ప్రైవేటు సంస్థలకు లాభం చేకూరే విధంగా ఉందని సుదీర్ఘంగా వివరించింది. దేశంలో ఏ రాష్ట్రంలో లేనంత ఎక్కువగా పేదలకు ఇళ్ళు కట్టించామని చెప్పుకునే గృహనిర్మాణ పథకంలో అనేక లోపాలను 'కాగ్' ఎత్తి చూపింది. 'ఆదరణ' లాంటి పథకం అమలు తీరును కూడా నివేదిక ఎండగట్టింది. వృత్తికి సంబంధించని సైకిళ్ళలాంటి పరికరాలను పందేరం చెయ్యడం, ఒక వేళ వృత్తి పరికరాలు ఇచ్చినా అవి నాసి రకానివి కావడంతో మూలన పడేయాల్సి రావడాన్ని వెల్లడించింది. వ్యవసాయానికి జీవనాధారమైన మేలిరకం విత్తనాలను అందించడానికి ఉద్దేశించిన రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ వ్యవహారాలు ఎంత అషామాషీగా జరుగుతున్నాయో గమనిస్తే ముక్కున వేలేసుకోవలసిందే. సరళీకృత ఆర్థిక విధానాలు, ప్రపంచ బ్యాంకు ఆదేశిత విధానాల ఫలితంగా ఆత్మహత్యలకు సైతం నెట్టబడుతున్న రైతుల బ్రతుకులతో ప్రభుత్వం ఇలా చెలగాటమాడుతున్నది.



'బాబు సర్కార్‌పై కాగ్ కొరడా వేటు'
'కాగ్' నివేదిక 2001-02 ముఖ్యాంశాలు,
వెల : రు. 8, **ప్రచురణ :** ప్రజాశక్తి బుక్‌హౌస్; **ప్రతులకు :** అన్ని ప్రజాశక్తి బుక్‌హౌస్ బ్రాంచీలు

ఇక వేర్వేరు శాఖల్లో జరిగిన వృధా వ్యయాలు, దుర్వినియోగాల సంగతి సరేసరి. నీటి పారుదల శాఖలో కేవలం 62 వేల రూపాయల బకాయిని కాంట్రాక్టరుకు సకాలంలో చెల్లించకపోవడంతో అది రు.26.15 లక్షల అదనపు వ్యయానికి దారి తీయడం ఒక ఉదాహరణ మాత్రమే. హైకోర్టు జడ్జీల నివానం కోనం నిర్మించతలపెట్టిన 14 భవనాలు పూర్తికాకపోవడంతో రు: 5 కోట్లకు పైగా ధనం నిరుపయోగం కావడం మరొక ఉదాహరణ.

తానే అత్యంత సమర్థుడనని, అధికారులను హడలెత్తించి పనులు చేయిస్తానని పోజుపెట్టే చంద్రబాబు బూటకత్వాన్ని ఈ 'కాగ్' నివేదిక 2001-02 ఎండగడుతుందనడంలో సందేహం లేదు. చంద్రబాబు పాలన అసలు రంగును ఇంకా అనేక నివేదికలు, పరిశీలనలు వెల్లడిస్తూనే ఉన్నాయి. అయినప్పటికీ 'కాగ్' రాజ్యాంగబద్ధంగా నియమించబడిన సంస్థ కావడం, రికార్డు కాలం ఆంధ్రప్రదేశ్‌ను పరిపాలించానని చంద్రబాబు గొప్పలు చెప్పుకుంటున్న సమయంలో వెలువడటం ఈ నివేదికకు ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించిపెట్టాయి.

మూడు భాగాలుగా వెలువడిన ఈ నివేదికలోని ముఖ్యాంశాలను ప్రజాశక్తి బుక్‌హౌస్ పుస్తక రూపంలో ప్రచురించింది. అయితే ఈ ముఖ్యాంశాలు, ఉల్లేఖనాలతో సహా అన్నీ 'కాగ్' నివేదిక పేర్కొన్నవే. ప్రచురణకర్తలు ముఖ్యమని పరిగణించి ఎంపిక చేసినవి కావు. వాటన్నింటినీ ఒక క్రమ పద్ధతిలో కూర్చి మాత్రమే వారు అందించారు. 'కాగ్' నివేదిక పూర్తి పాఠం ఎవరో అతి తక్కువ మందికి మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఈ నివేదికను క్లుప్తంగానయినా ప్రజలకందించాలన్న ఉద్దేశంతో ప్రజాశక్తి బుక్‌హౌస్ ఈ ప్రయత్నం చేసింది. రాష్ట్ర ప్రభుత్వ బడాయి కబుర్ల బండారాన్ని ఎండగట్టే ఈ పుస్తకం ప్రతి ఒక్కరూ చదవదగింది.

- గుడిపూడి విజయరావు

స్వీకారం



ఆంధ్రకమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో మోటూరు హనుమంతరావుపాత్ర
రచన : కె.ప్రసాద్; వెల : రు.15/-;
ప్రతులకు : అన్ని ప్రజాశక్తి బుక్‌హౌస్ బ్రాంచీలు



సోషలిజం - భవిష్యత్తు
రచన : హరికిషన్‌సింగ్ సూర్జిత్; వెల : రు.5/-;
అనువాదం : వి.శ్రీహరి
ప్రతులకు : అన్ని ప్రజాశక్తి బుక్‌హౌస్ బ్రాంచీలు



ఎం.ఎన్.రాయ్ - రాడికల్ హ్యూమనిజం
రచన : రావిపూడి వెంకటాద్రి;
ప్రతులకు : హేమా పబ్లికేషన్స్, చీరాల

మరింత ఉత్సాహం కలిగింది.

ఆ సమయంలో తల్లి లక్ష్మి 1993లో కేన్సర్ వ్యాధితో మృతి చెందింది. కుటుంబ ఆర్థిక పరిస్థితి దయనీయంగా తయారైంది. ఇంటిలో ఉండి చదువుకోవడం కష్టం అయింది. దీంతో సమీపంలో ఉన్న రాంపూర్ సాంఘిక సంక్షేమ వసతి గృహంలో చేరాడు. వసతి, భోజనం ఉచితంగా లభించడంతో ఏ ఇబ్బందీ లేకుండా పదవ తరగతి పూర్తి చేశాడు.

అప్పటి నుంచి కష్టాలు మొదలయ్యాయి.

స్టేషన్ ఘనపూర్‌లో ఇంటర్‌లో చేరాడు.

ఎలాగైనా చదవాలి. మంచి విద్యార్థిగా పేరు తెచ్చుకోవాలని పట్టుదల పెంచుకున్నాడు.

కాలేజీకి వెళ్లాలంటే తన గ్రామం అయ్యవారి గూడెం నుంచి రాఘవాపూర్ బస్టేజి వరకూ రెండు కిలో మీటర్లు నడవాలి. అక్కడ ఘనపూర్ బస్సు ఎక్కాలి. వికలాంగుడిగా బస్సుపాసు ఉన్నా నడక తప్పలేదు.

శంకర్ నిరాశపడలేదు.

తండ్రి రాజయ్య 2001లో ట్రాక్టర్ మీద వెళుతూ అది బోల్తా పడటంతో మృతి చెందాడు. ఎవరూలేని శంకర్ ఒంటరివాడు అయిపోయాడు.

అప్పటికే పరీక్షలు మినహా చదువు పూర్తిచేశాడు. అన్నయ్య వరస అయ్యే రవి ఇంటివద్ద ఉంటూ పరీక్షకు హాజరయ్యాడు. రాయలేని స్థితిలో అతి కష్టం మీద పరీక్షలు పూర్తి చేశాడు.

శంకర్ మంచి మార్కులతో ఇంటర్ మీడియెట్ పరీక్షలో ఉత్తీర్ణుడయ్యాడు.

దూరవిద్యా విధానంలో డిగ్రీ సంపాదించాలని పారునంది శంకర్ తాపత్రయ పడుతున్నాడు. చదవడానికి ఎంతో ఆసక్తిని ప్రదర్శిస్తున్నాడు.

"నీకెందుకు చదువు ?" అని ఎవరైనా ప్రశ్నిస్తే శంకర్‌కు పీకల వరకూ కోపం వస్తుంది.

"చదువు ఒక్కటే జీవితానికి పరమార్థం !" అంటాడు.

"ఉద్యోగం చూసుకోవచ్చు కదా ?"

"తప్పకుండా.. నా చదువు నాకు ఉద్యోగం తెచ్చి పెట్టవచ్చు. స్వయం ఉపాధి అవకాశం కల్పించవచ్చు. ఎంతో మంది మెచ్చుకోలు కలిగించవచ్చు. అసలు నా గురించి ఎవరైనా ఆలోచిస్తున్నారంటే... నేను చదువుకోబట్టే కదా ?" ఆత్మవిశ్వాసంతో ప్రతి వారికీ సమాధానం చెబుతుంటాడు.

"నా దగ్గర డబ్బులు లేకపోవచ్చు... నేను పేదరికంలో బతుకుతుండవచ్చు... సరస్వతి నా వెంటుంటే లక్ష్మి ఎప్పుడైనా నాకు తోడు రావచ్చు !" ఒక లాంటి ధీమాతో మాట్లాడే శంకర్ వైపు ప్రతి ఒక్కరూ విస్మయంతో చూస్తుంటారు.

అవును...

శంకర్ అంగవైకల్యం అడ్డురాని సరస్వతీపుత్రుడు. ◆

ఆదర్శం

(19వ పేజీ తరువాయి)

అమ్మాయి చదువుకు. ఆ తర్వాత పెళ్ళి ఖర్చులు. ఇన్ని రోజులు ఈ విషయమెందుకు తనకు తట్టలేదు. ఈమెకేమో కన్స్యూమరిజం ఎక్కువైపాయె. ఎన్నివేలు ఖర్చు పెట్టించింది. ఈ కొద్ది సంవత్సరాల్లోనే విద్యా, ఉపాధి రంగాల్లో ఇన్ని మార్పులు జరిగి పిల్లల భవిష్యత్తుకు పెను సవాలు ఎదురవుతుందని ఓ మధ్య తరగతి వాడిగా ఊహించనైతిని. ఇట్ల లెక్కలు వేసుకుంటే కేవలం జీతం డబ్బులతోనే పిల్లల్ని వృద్ధిలోకి తేవడం కష్టమే. తాను అనైతికకు పాల్పడక తప్పదా..." ఏ అర్ధరాత్రో నిద్రపోయాడతను.

ఈ రోజు ఎంసెట్ రిజల్ట్సు విడుదలయ్యాయి. ఇంటర్‌నెట్ కనెక్షన్‌తో కంప్యూటర్ గది చాలా హడావిడిగా ఉంది. ఆఫీసు స్టాఫ్ కొందరు ఆ గది నుంచి లోనికి, బయటికి చాలా బిజీగా తిరుగుతున్నారు. తెలిసిన వాళ్ళ, బంధువుల పిల్లల ర్యాంకులు చూసి ఫోన్‌లో చెప్తున్నారు. సూపరింటెండెంట్ కొడుక్కి మంచిర్యాంకు వచ్చిందని ఆనందంగా ఉంది. ఏ బ్రాంచిలో సీటు రావచ్చో లెక్కలు వేసుకుంటున్నాడు. క్లబ్బు రూంలో, క్యాంటీన్‌లో ఎం.సెట్ గురించే చర్చ.

'ఇంజనీరింగు అయితే మాత్రం ఇంత ఖర్చా. చదువులింత ఖరీదుగా ఎందుకు తయారయ్యాయి' ఒకడు.

"లక్షలకు లక్షలు ఉన్న వాళ్ళు మాత్రమే చదివించకోగలరు" మరొకరు. మరి మన మధ్యతరగతి వాళ్ళకు దారేది. బి.ఏ.లు బి.ఎస్సీల్లోనే సరిపెట్టుకోవాలా"

"ఆ చదువులకు చేయగలిగిన ఉద్యోగాలు ఏమున్నాయి. ప్రభుత్వం, మరి ఏ సంస్థ రిక్రూటు చేస్త లేదుగా,

ఇంజనీరింగు చేసిన వాళ్ళు మాత్రం ఎందరు ఖాళీగా తిరుగుత లేదు"

"మూసినంక కాలేజీలు ఎక్కువయ్యాయి"

"అదేంటి లెక్క తారుమారు అవుతుంది."

"అంతా గందరగోళం."

"మార్కెట్టు శక్తుల సృష్టి. కాలేజీలు ఓపెన్ చేసి కోట్లకు కోట్లు గడిస్తున్నారు.

"అంత ఖరీదైన చదువులు మన పిల్లలకెట్ల అందుతాయి"

"డబ్బులుంటే అందుతాయి. ఉన్న వాళ్ళే చదువుకోగలరు"

"మన పిల్లలకు మనలాగ గుమస్తా ఉద్యోగాలు కూడా రావుగా"

"రావు మరి. అందుకే కష్టపడి చదివించాలె."

"అదెట్లా?"

"చెయ్యి చాపి లేదా బల్ల కింద చెయ్యి పెట్టి అందరూ ఘల్లున నవ్వేశారు. విశ్వమూ నవ్వాడు.

వ్యాపారాలు చేసుకునే వారు, విద్యారంగంలో ప్రవేశించి, పెట్టుబడికి అనేక రెట్లు లాభాలు ఆశించి విద్య పేరుతో తల్లిదండ్రుల జేబులు ఖాళీ చేస్తున్నారు. ఖాళీ జేబులే ఉన్న ఇలాంటి వాళ్ళు లంచాల ద్వారా ఆ లోటును భర్తీ చేసుకుంటున్నారు. కానీ, లంచం తీసుకోవడానికి వనరు లేని వారు బతకడం లేదా? నేను అదే దారిలో బతుకుతాను అని విశ్వం ఓ స్థిర నిర్ణయానికి వచ్చాడు. ◆

పుక్కిట పురాణం

✻ కొండబాబు

శుభ కార్యక్రమం కాబట్టి ఆనందంగా, సందడిగా ఉంది.

సరదా పురుషుడయిన హరీష్ కలివిడిగా తిరుగుతూ అందరినీ పలకరిస్తున్నాడు. పెళ్లి కూతురు కజిన్ అతగాడు.

"ఈయన మిస్టర్ మణ్యం. ఆవులిస్తే పేగులు లెక్క పెడతాడు" తన భార్య తరపు బంధువైన ఫ్రెండ్ మాణిక్యాన్ని చనువుగా వెంకట్‌కు పరిచయం చేశాడు.

"ఆవులిస్తేనేనా? గేదెలిచ్చినా ఫర్వాలేదా?" వెంకట్ జోకుకు అందరూ నవ్వారు.

"ఆయన నోటి దగ్గర పెట్టుకున్నదేమిటి?" వెంకట్ అడిగాడు– సెల్‌ఫోన్‌లో ఒకటే పనిగా మాట్లాడుతున్న వ్యక్తిని చూపి.

"అతను ప్రసాద్ అని మా వాడే. నోటి దగ్గర సెల్‌ఫోన్"

"సెల్ ఫోన్ వేసినట్లుంటేనూ" మళ్లీ నవ్వారు అందరూ.

"మా వాడొకడున్నాడు.. మక్కీకి మక్కీగా మీలాగే చమత్కారంగా మాట్లాడుతాడు" మణ్యం ప్రశంసంగా అన్నాడు.

"మక్కీకి మక్కీ అయితే భరించడం కష్టమేనండీ" అర్థమైన వారంతా నవ్వారు

* * *

సాధారణంగా 'మక్కీకి మక్కీ' అనే పలుకుబడి 'కాపీయింగ్' వంటి సందర్భంలో వాడుతుండటాన్ని వింటుంటాం.

"వాడు మక్కీకి మక్కీ కాపీ కొట్టాడు"

"ఆవిడ మక్కీకి మక్కీ దించేస్తుంది"– ఇలాంటి వాటిలో కొన్ని. ఇది చదువుకున్న వారిలో అత్యధికం మందికి తెలిసిన జాతీయం. ఎక్కువమంది వాడుతున్నది కూడానూ.

దీని పుట్టుకకు సంబంధించి ఒక కథ ఉంది. ఒక షావుకారు గారు కొత్తగా ఒక గుమాస్తాను పనిలో పెట్టుకున్నారట. దస్త్రానికి ముందు రోజున పాత పద్దులు చూపించి వీటిని కొత్త పుస్తకాల్లోకి యథాతథంగా ఎక్కించమని చెప్పి లోనికెళ్లాడు.

కొద్ది సేపటి తర్వాత వచ్చి చూస్తే గుమాస్తా నకలు రాయడం మాని ఝుమ్మని తిరుగుతున్న దోమల్ని పట్టడంలో నిమగ్నమై కనిపించారట.

"ఏంటయ్యా ఆ పని?" అని ప్రశ్నించాడు షావుకారు.

"మరేం లేదండయ్యా.. ఈ పాత పుస్తకంలో ఒకచోట చచ్చిన దోమ అంటించి ఉంది. కొత్త పుస్తకంలోకి కూడా ఒక దోమ కావాలిగా మరి..." అని బదులిచ్చాడట అతగాడు.

అదీ మక్కీకి మక్కీ.. అంటే. మక్కి.. అనే పదం మక్కికం అనే సంస్కృత పదం నుంచి వచ్చింది. అంటే దోమ. అదండీ మక్కీకి మక్కీ అంటే.

అలాగే, 'ఆవులిస్తే పేగులు లెక్క పెట్టే రకం' అని అవతలి వారి తెలివిని, అతి తెలివిని కూడా తెలియజేస్తుంటారు. ఇది ఆవులివ్వడం కాదు. ఆవలించడం. అంటే ఆవలించినపుడు నోరును పెద్దగా తెరుస్తాం కాబట్టి ఆ సమయంలో మన కడుపులో ఏమున్నాయో, ఎన్ని పేగులున్నాయో కూడా లెక్క పెట్టగలడని అర్థం.

అంటే మనం ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా, మాట్లాడినా, మన మనసులో ఉన్నది గ్రహించేస్తాడని అర్థం.

ఇలాంటిదే 'అరచేతిలో వైకుంఠం', 'అరచేతిలో స్వర్గం చూపించడం' కూడా. వీటిని పూర్తిగా నెగెటివ్ సందర్భాలకు ఉపయోగిస్తారు.

శ్రీకృష్ణుడు చిన్నపిల్లవాడిగా ఉన్నప్పుడు వాళ్లమ్మకు నోట్లో ముల్లోకాలు చూపించాడనే కథ మనకు తెలుసు కదా! ఈ రెండు పలుకుబడులు కూడా ఈ కథ ఘటనతో అర్థ సాహిత్యమున్నవే. కృష్ణుడు నోట్లో ముల్లోకాలు చూపించాడు. వీడు 'అరచేతిలో స్వర్గం/వైకుంఠం' చూపిస్తాడు సుమా! అని మోసకారితనం గురించి చెప్పడమన్నమాట.

మాటలు చెప్పి మోసగించే లేదా మభ్యపెట్టే వారినుద్దేశించి ఈ పలుకుబడులను వాడతారు.

పుక్కిటి పురాణం.. అనే జాతీయం చాలామందికి తెలుసు. వాడుతుంటారు. 'నమ్మదగినది కాదు...' అనే అర్థంతో ఇది వాడబడుతోంది. కేవలం కథలయిన విషయాలను వాస్తవాలుగా చెప్పడాన్ని ఇలా అంటారు. వాస్తవికత లేని విషయాలను ఒకరు చెప్పించి మరొకరు, వారు చెప్పారని ఇంకొకరు పుక్కిటబట్టి చెప్తారని తాత్పర్యం. నమ్మలేని విషయాలను పుక్కిటి పురాణాలని కొట్టిపారేస్తుంటారు. ◆

పాఠక స్పందన

సండే బుక్ ఇంట్రెస్ట్‌గా ఉంది

హ్యాపీ బర్త్‌డే నుండి మొదలు పెడితే పలుకుబడి వరకు ప్రతి పేజీ ఇంట్రెస్టింగ్‌గా ఉంది. జూన్ 22, 2003 కార్టూన్ కదంబం చాలా బాగుంది. అందరికీ అర్థమయ్యేటట్టు అందరినీ నవ్విస్తోంది. ఇలా ఇంకొన్ని శీర్షికలు ప్రవేశ పెట్టాలని కూడా కోరుతున్నాను.

– ఎ.సతీష్ బాబు, గజ్వేల్.

మంత్రాలకు చింతకాయలు రాలవు

జూన్ 22వ తేదీ ఆదివారంఅనుబంధంలో మీరు రాసిన మనలో మాట చదివి ఎంత ఆనందించానో అంతగా కుమిలిపోయాను. కారణం, మంత్రాలకు చింతకాయలు రాలవన్నది అక్షర సత్యం. అది తెలిసి కూడా ఎంతో మంది అక్షరాస్యులతో బాటు నిరక్షరకుక్షులు కూడా మంత్రాలకూ, చేతబడులకూ దాసోహమంటున్నారంటే ఎంత విచారించాలో కదా? అలాగే జ్యోతిష్యం కూడా. టెక్కుల మీద హైటెక్కుల్ని ఆవిష్కరిస్తున్న ఈ రోజుల్లో కూడా, శాస్త్రవేత్తలు తెలిపే సూచనలు కూడా కాస్తో, కూస్తో మిడిమిడి జ్ఞానం కలిగున్న వారిని కూడా తికమక పెడుతున్నాయ్. అలాగే ఎమ్‌హెచ్‌గారి గురించి విపులంగా ఇచ్చారు. చాలా బాగుంది. మిగతా శీర్షికలు చాలా బాగున్నాయి.

– డి.వి.రెడ్డి, అనకాపల్లి